ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.12.2024 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చిన్న నగరాల్లో అవకాశాలు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు.
2. రాజ్యాంగంపై రాజ్యసభలో ఈరోజు రేపు ప్రత్యేక చర్చ జరుగుతుంది.
3. మహారాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమౌతాయి. తెలంగాణ శాసనసభ సమావేశాలు ఈరోజు తిరిగి ప్రారంభమౌతాయి.
4. తబలా దిగ్గజం zakir హుస్సేన్ మరణించారు.
5. మహిళల Junior Asia Cup Hockey ఫైనల్ లో భారత జట్టు నిన్న రాత్రి Chinaని ఓడించి ఛాంపియన్షిప్ గెలుచుకుంది.

------------------------------

**PM CS CONFERENCE**: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చిన్న నగరాల్లో సరైన స్థానాలను గుర్తించి వారికి అక్కడ అవకాశాలు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. నిన్న రాత్రి న్యూఢిల్లీలో రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల జాతీయ సదస్సు నాలుగవ సంచికను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన రాష్ట్రాలు నిబంధనలను సరళీకృతం చేయాలని క్లిష్టమైన నిబంధనల వల్ల అనేకమార్లు పౌరులు వేధింపులకు గురవుతారని చెప్పారు. రాష్ట్రాలు తమ పాలన వ్యవస్థలలో సంస్కరణలు తీసుకువచ్చి జన భాగీ దారి ప్రజల భాగస్వామ్యాన్ని

పెంచాలని ఆయన చెప్పారు. సంస్కరణలు ప్రదర్శన పరివర్తన పై దృష్టి సారించాలని ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలు పథకాల గురించి ప్రజలకు సమాచారం అందించడం కూడా ముఖ్యమని ఆయన చెప్పారు. సర్క్యులర్ ఎకానమీ గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి గోబర్ధన్ కార్యక్రమం గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఇది ఇప్పుడు ప్రధాన ఇంధన వనరులలో ఒకటిగా పరిగణిస్తున్నారని వృధా పదార్థాలు చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ఈ చర్య తోడ్పడుతోందని వయస్సు మీరిన పశువులను ఒక భారంగా కాక ఒక వనరుగా చూసే వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఎలక్ట్రానిక్ వేస్టును రీ సైకిల్ చేసేందుకు అనువైన పద్ధతిలో నిధులు పెట్టుబడి పెట్టే విషయం ఆలోచించాలని కూడా ప్రధానమంత్రి సూచించారు. ఆరోగ్య రంగం గురించి ప్రస్తావిస్తూ ఆయన ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఊబకాయాన్ని పెద్ద సమస్యగా పరిగణించి పరిష్కరించవలసిన అవసరం ఉందని అన్నారు. ఆరోగ్యవంతమైన భారత్ మాత్రమే వికసిత్ భారత్ కాగలదని ఆయన అంటూ 2025 నాటికి దేశాన్ని క్షయ విముక్తం కూడా చేయగలమని చెప్పారు. ఈ లక్ష్యసాధనలో ఆశా అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించగలరని అన్నారు. ఆకాంక్ష జిల్లాలు బ్లాక్ ల కార్యక్రమంలో సమర్థులైన అధికారులను క్షేత్రస్థాయిలో నియమించడం ద్వారా గొప్ప పరివర్తన తీసుకురావచ్చని మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో జరిగిన ఈ సదస్సులో ప్రధానంగా సేవ రంగంలో ముఖ్యంగా చిన్న నగరాల్లో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకునేందుకు బహుళ కోణాలలో చర్యలు అవసరమని అంగీకరించారు. కేంద్రం రాష్ట్రాలు టీం ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వికసిత భారత సాధన కోసం ఫలవంతమైన చర్చలు జరిపాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**RAJYA SABHA – CONSTITUTION**: రాజ్యాంగం పై రెండు రోజుల ప్రత్యేక చర్చ ఈరోజు రాజ్యసభలో ప్రారంభమవుతుంది. దేశంలో రాజ్యాంగాన్ని అమలు చేసిన 75 ఏళ్లు గడిచిన సందర్భంగా ఈ ప్రత్యేక చర్చ శుక్రవారం, శనివారం నాడు లోక్ సభలో కూడా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యసభలో రేపు చర్చకు సమాధానమిస్తారని భావిస్తున్నారు. రాజ్యసభలో తన సభ్యులందరికీ భారతీయ జనతా పార్టీ విప్ జారీ చేసి ఇవాళ, రేపు భారత రాజ్యాంగం పై చర్చ సందర్భంగా తప్పనిసరిగా సభకు హాజరుకావాలని ఆదేశించింది. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ పరిషత్ సభ ఆమోదించిన రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమల్లోకి రావడంతో భారత్ గణతంత్ర సార్వభౌమ ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించింది. 2017 లో మోడీ ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.

**NSD**

------------------------------

**SL PREZ TALKS**: మన దేశంలో మూడు రోజులు పాటు పర్యటించేందుకు నిన్న న్యూఢిల్లీ చేరుకున్న శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస నాయకే ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చర్చలు జరుపుతారు. నిన్న తన పర్యటన మొదటి రోజున విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ తోనూ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తోను జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తో తానూ సమావేశం అయినట్లు చెప్పారు. భారత శ్రీలంక ఆర్థిక సహకారం పెట్టుబడి అవకాశాలు పెంచడం ప్రాంతీయ భద్రతను

పెంపొందించడం పర్యాటక ఇంధన రంగం వంటి కీలక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై ఇద్దరు నాయకులు చర్చలు జరిపారు. అంతకు ముందు శ్రీలంక అధ్యక్షుడుకి సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ న్యూఢిల్లీలో ఘన స్వాగతం పలికినట్లు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జస్వాల్ సోషల్ మీడియాలో తెలియజేశారు. శ్రీలంక అధ్యక్ష బాధ్యత చేపట్టిన అనంతరం దిస నాయకి మనదేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక చర్చలతో పాటు ఢిల్లీలో ఒక కార్యక్రమంలో పాల్గొని ఆయన శ్రీలంక భారత్ దేశాల మధ్య పెట్టుబడి వాణిజ్య సంబంధాలు పెంపొందించేందుకు చర్చలో పాల్గొంటారు. అనంతరం ఆయన బోధ్ గయా సందర్శిస్తారు.

**NSD**

-------------------------

**MAHA- ASSEMBLY SESSION**: మహారాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ఈరోజు నాగపూర్ లో ప్రారంభమవుతాయి. మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులను సభలో పరిచయం చేయడం ఈ ఎడాదికి అనుబంధ గ్రాంట్ల సమర్పణ మొదలైనవి మొదటి రోజు సమావేశంలో చోటు చేసుకుంటాయి. అధికార మహాయుతి ప్రభుత్వం క్యాబినెట్ విస్తరణలో భాగంగా నిన్న 39 మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. బిజెపికి చెందిన 16 మంది శివసేనకు చెందిన 9 మంది నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది క్యాబినెట్ మంత్రులుగా నిన్న ప్రమాణం చేశారు. శీతాకాల సమావేశాలకు ముందు నిన్న నాగపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఈ సమావేశంలో 20 బిల్లులు ప్రవేశపెడతామని చెప్పారు. నిన్న ప్రభుత్వం లాంచన

పూర్వకంగా నిర్వహించిన టి పార్టీని ప్రతిపక్ష మహా వికాస్ అగాడి వివిధ అంశాలపై నిరసన తెలియజేస్తూ బహిష్కరించింది.

**NSD**

---------------------------

**ASSEMBLY:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలి శీతాకాల సమావేశాలు ఈరోజు తిరిగి ప్రారంభమవుతాయి. ఈ నెల 9న ప్రారంభమైన శాసనసభ శీతాకాల సమావేశాలు తెలంగాణ తల్లి విగ్రహంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన తర్వాత ఈ రోజుకి వాయిదా పడ్డాయి. సభలను పునఃప్రారంభించిన తర్వాత, ఉభయ సభల్లో వివిధ అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగే అవకాశం ఉంది. వరి కొనుగోలు, లగిచెర్ల సంఘటన, తదుపరి పరిణామాలు వంటి రైతుల సమస్యలను సమావేశంలో ప్రతిపక్షాలు లేవనెత్తే అవకాశం ఉంది. ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటుందని భావిస్తున్నారు. కొత్త రికార్డ్ ఆఫ్ రైట్స్ (RoR) బిల్లుతో సహా కొన్ని బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**NSD**

-------------------

**FPI:** ఈనెల మొదటి రెండు వారాల్లో భారత పెట్టుబడి మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడిదారులు దాదాపు 28 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. విదేశీ సంస్థ గత పెట్టుబడిదారులు భారత ఈక్విటీ మార్కెట్లలోకి 22,266 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టగా రుణ మార్కెట్లలో 4,814 కోట్ల రూపాయలు పెట్టుబడి వచ్చినట్లు డిపాజిటరీల గణాంకాలు తెలియచేశాయి.

**NSD**

-----------------------------------

**FIN MIN - PSB NET PROFIT**: 2023-24. ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు మునుపెన్నడూ లేని స్థాయిలో అత్యధికంగా లక్షా 41 వేల కోట్ల నికర లాభాలు గడించాయి. ఈ ఏడాది సెప్టెంబర్ లో స్థూల వృధా ఆస్తుల నిష్పత్తి కూడా 3.12 శాతానికి తగ్గింది.

**NSD**

------------------------

**ZAKIR HUSSAIN PASSED AWAY**: తబలా దిగ్గజం జాకీర్ హుస్సేన్ నిన్న మరణించారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు రక్తపోటుకు సంబంధించిన సమస్యలతో జాకీర్ హుస్సేన్ కొద్దిగా కాలంగా బాధపడుతున్నారని ఆయన మేనేజర్ తెలియజేశారు. అంతకుముందు రోగానికి సంబంధించి జాకీర్ హుస్సేన్ సాన్ ఫ్రాన్సిస్కోలో ఒక ఆసుపత్రిలో చేర్చారు. 1951 మార్చి 9వ తేదీన ముంబైలో జన్మించారు. ప్రసిద్ధ తబలా విద్వాంసుడు అల్లా రఖా పెద్ద కుమారుడైన జాకీర్ హుస్సేన్ అతి భిన్న వయస్సులోనే సంగీతం పట్ల ఆకర్షితులయ్యారు. ముంబైలోనే తన విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఆయన తబలా విద్వాన్సుడిగా ప్రఖ్యాతి గడించారు. ఆరు దిశాబ్దాలు తన సంగీత జీవితంలో జాకీర్ హుస్సేన్ కు 5 గ్రామీ పురస్కారాలు లభించాయి. ప్రారంభంలో జరిగిన 66వ గ్రామీ పురస్కారోత్సవంలో ఆయనకు మూడు గ్రామీలు లభించడం గమనార్హం. అనేక మంది ప్రముఖ కళాకారులతో కలిసి జాకీర్ హుస్సేన్ ప్రాజెక్టులు చేశారు. 1973లో ఆయన బ్రిటిష్ guitarist John McLaughlin, violinist L Shankar, percussionist T.H. 'Vikku' Vinayakram తో కలిసి చేసిన హిందుస్తానీ, jazz

సంగీత సమ్మేళనం సంచలనం సృష్టించింది. జాకీర్ హుస్సేన్ కు 1988లో పద్మశ్రీ 2002లో పద్మభూషణ్ 2023లో పద్మ విభూషణ్ పురస్కారాలు లభించాయి.

**NSD**

---------------------

**HOCKEY – INDIA**: మహిళల Junior Asia Cup Hockey ఫైనల్ లో భారత జట్టు నిన్న రాత్రి Chinaని పెనాల్టీ షూట్ అవుట్ లో ఓడించి ఛాంపియన్షిప్ గెలుచుకుంది. భారత గోల్ కీపర్ Nidhi penalty shootoutలో మూడు సార్లు భారత జట్టును కాపాడారు. గత ఏడాది భారత జట్టు Republic of Koreaని ఓడించి టైటిల్ గెలుచుకుంది.

**NSD**

--------------------------

**NEW CRICKET - IND VS AUS**

Border Gavaskar Trophy కోసం భారత Australia జట్ల మధ్య Brisbaneలో జరుగుతున్నా మూడవ క్రికెట్ టెస్ట్ లో ఆస్ట్రేలియా 445 పరుగులకు తన మొదటి ఇన్నింగ్స్ లో all అవుట్ అయింది. బదులుగా కడపటి వార్తలు అందేసరికి భారత్ తన మొదటి ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి ఆరు పరుగులు చేసింది.

**NSD**

----------------------------

**Prime Minister Narendra Modi** has urged states to identify locations suitable for entrepreneurs in smaller cities and take initiative to facilitate them. Addressing the 4th National Conference of Chief Secretaries in New Delhi, Mr Modi asked the states to simplify the compliances, the lack of which often lead to the harassment of citizens. He urged the participants that states should reform the governance model to encourage citizen participation or Jan Bhagidari. Mr Modi also said that it is important to focus on reform, perform and transform, and it is also important to inform

the people about the various initiatives of the government.Talking about Circular Economy, Prime Minister Modi appreciated that the GOBARdhan programme is now being seen as a big energy resource. He directed the States to explore concepts of Viability Gap Funding for recycling of E-waste. In the health sector, Prime Minister urged that under the Fit India Movement, obesity should be taken as a big challenge in Bharat. He said that only a fit and healthy India can be a Viksit Bharat.

**<><><>**

**Sri Lankan President** Prime Minister Narendra Modi and visiting Sri Lankan President Anura Kumara Dissanayake will hold bilateral talks in New Delhi today. They will hold discussions on the issues of mutual interest. Mr Dissanayake, who is on a three-day visit to India arrived in New Delhi yesterday. He was received by Minister of State for Information and Broadcasting Dr L Murugan. The Sri Lankan President will also meet President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar. External Affairs Minister Dr S Jaishankar called on Sri Lankan President Anura Kumara Dissanayake in New Delhi yesterday. In a social media post, Dr Jaishankar said, Sri Lanka is key to both India’s Neighborhood First policy and SAGAR Outlook. Earlier, Sri Lankan President Anura Kumara Dissanayake has said that he had productive discussions with Finance Minister Nirmala Sitharaman, External Affairs Minister S Jaishankar and National Security Advisor Ajit Doval.

**<><><>**

**Rajya Sabha** A two-day special debate on the Constitution will begin today in Rajya Sabha to mark the beginning of 75th year of its adoption in the country. A similar debate was held in Lok Sabha on Friday and Saturday. Prime Minister Narendra Modi is expected to reply to the debate in Rajya Sabha tomorrow. The BJP has issued a 'three-line whip' for all its Rajya Sabha MPs, urging them to be present in the Upper House today and tomorrow during the debate on the Constitution of India. On November 26, 1949, the Indian Constituent Assembly formally adopted the Constitution, which came into effect on January 26, 1950, establishing India as a sovereign, democratic republic. In 2015, Modi government formally declared November 26 as Constitution Day (Samvidhan Divas) to honour the adoption of the Indian Constitution in 1949.

**<><><>**

**Foreign investors** pumped in nearly 28,000 crore rupees into the Indiancapital markets in the first two weeks of this month. As per the

depositories data, the foreign portfolio investors or FPIs, pumped in 22,766 crore rupees into the Indian equities markets and 4,814 crore rupees into the debt market. This comes after heavy outflows in the last few months. So far this year, FPIs have invested 1.2 lakh crore rupees into the Indian capital markets.

**<><><>**

**Hockey** India won the Women's Junior Asia Cup 2024 championship in Muscat, Oman last night. In the title clash, Indian team defeated China 3-2 in a penalty shootout to successfully defend its title. Indian goalkeeper Nidhi made three crucial saves during the penalty shootout, while Sakshi Rana, Ishika and Sunelita Toppo scored for India in the shootout. Earlier, Jinzhuang Tan scored the opening goal for China with Kanika Siwach equalised in the third quarter for India. After a 1-1 draw in regulation time, the title clash went to a shootout. Hockey India has announced a reward of 2 lakh rupees for each player and 1 lakh rupees to each support staff for their efforts and spectacular win.

**<><><>**

**Cricket** In Men's International Cricket, Day 3 of third Test match of Border Gavaskar Trophy between India and Australia is currently underway at Brisbane in Gabba. Hosts Australia were 435 for 8 , when reports last came in. Earlier, on day 2, Australia were 405 for 7 in their first innings at stumps supported by a 241 run partnership between centurians Steven Smith and Travis Head.

**SHUKLA MP-I 16.12.2024**

**ZAKIR HUSSAIN**

Legendary tabla maestro Zakir Hussain passed away in the United States last night. He was 73. Family sources said that the maestro was battling blood-pressure related problems. Earlier, Zakir Hussain had been admitted to a hospital in San Francisco after experiencing heart-related problems.

Ustaad Zakir Hussain was born on March 9, 1951, in Mumbai. As the eldest son of the illustrious tabla player Allah Rakha, he was naturally drawn towards music from a very young age.

In a career spanning six decades, Hussain won five Grammy Awards, including three at the 66th Grammy Awards earlier this year. He also acted in few movies including 'Saaz' , 'Heat and Dust'. His most recent film 'Monkey Man' released in 2024. Zakir Hussain collaborated with several

renowned artists, both Indian and international. His 1973 project with English guitarist John McLaughlin, violinist L Shankar, and percussionist T.H. 'Vikku' Vinayakram was groundbreaking. The collaboration fused Indian classical music with jazz, creating a unique sound never heard before.

Hussain received the Padma Shri, one of the country's highest civilian honors, in 1988, the Padma Bhushan in 2002, and the Padma Vibhushan in 2023.

**CB/IANS/NET/0716**

**REV EVE MAHA-CABINET EXPANSION**

In Maharashtra, the much awaited cabinet expansion of the ruling Mahayuti Government is now taking place at Raj Bhawan in Nagpur. Governer C.P. Radhakrishnan administered the oath of office and secrecy to the newly inducted ministers. In prominent leaders, Maharashtra BJP chief Chandrashekhar Bawankule took oath as Cabinet Minister in the state government. BJP leaders Radhakrishna Vikhe Patil, Chandrakant Patil and Girish Mahajan also took oath as Cabinet Ministers. NCP leader Hasan Mushrif and Shiv Sena leader Gulabrao Patil also took oath as Cabinet Ministers.

It comes after the swearing in ceremony of Chief Minster Devendra Fadnavis and his deputies in Mumbai. Governor CP Radhakrishnan, will administer the oath to the new ministers in the presence of Chief Minister Devendra Fadnavis and Deputy Chief Ministers. The winter session of Maharashtra assembly will begin tomorrow.

**A S S E M B L Y :**

The winter session of the Telangana State Assembly and the Council will resume tomorrow. The winter session of the Legislature has begun on 9th of this month and adjourned till tomorrow after the statement by Chief Minister A Revanth Reddy on Telangana Talli statue. On resuming the session, both the houses are likely to witness heated exchanges between the treasury and opposition benches on various issues. Farmers issues like paddy purchase, Lagicherla incident and following

developments are likely among others which will be raised by the opposition during the session. The government is also likely to take several key decisions and to introduce a few bills including the new Record of Rights (RoR) Bill. The RoR Bill seeks to replace the existing Dharani portal with the Bhumata portal to improve land records management and also to reinstate the village revenue system, which the earlier BRS government abolished. The state government is also likely to introduce a few more amendment bills with respect to Panchayat Raj act, HYDRAA and merging of about 150 villages with the concerned municipalities for administrative efficiency and resource allocation